RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 321 | ఆదివారం | 26 - 05 - 2024 | పేజీలు : 4 | వెల : 5.00

## అవినీతి కంపులో మున్సిపల్ అధికారులు



4

- ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం
- నేరుగా ఓటర్లకు ఫోన్లు చేయిస్తున్న అభ్యర్థులు
- 1 కాదు 2 కాదు దాదాపు 10 నుంచి 12 ఫోన్ కాల్స్




# ఫోన్ కాల్స్‌తో విసిగిపోతున్న పట్టభద్రులు


హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరుగుతున్న ఆ మూడు ఉమ్మడి జిల్లాల్లో ఫోన్ కాల్స్ అంటేనే ఓటర్లు హడలిపోతున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు చేస్తున్న ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. వినూత్న రీతిలో అభ్యర్థులు నేరుగా ఓటర్లకు ఫోన్లు చేస్తున్నారు. ఫోన్ మోగిందంటే చాలు, భయపడే పరిస్థితి ఏర్పడింది. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరుకుంది. దీంతో ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అన్ని పార్టీల్లోని రాష్ట్ర స్థాయి నేతలంతా ఉమ్మడి జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అభ్యర్థుల ప్రచార శైలితో పట్టభద్రులు హడలిపోతున్నారు. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్, ఈసారి ఎలాగైనా పాగా వేయాలని కాంగ్రెస్ పట్టుదలతో వ్యవహరిస్తోంది. ఈ ఎన్నికల్లోనూ బలమైన ఓట్లు సాధించాలని బీజేపి భావిస్తోంది.వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో 4.61 లక్షల మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. అభ్యర్థులు.. వీరి ఫోన్ నంబర్లను సేకరించి పట్టభద్రులకు కాల్స్ చేస్తున్నారు అభ్యర్థులు. ప్రచార గడువు చివరి దశకు చేరుకోవడంతో తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ఓటర్లను చేరుకునేలా వివిధ పార్టీల అభ్యర్థులు ప్లాన్ చేస్తున్నారు. నేరుగా ఓటర్లకు ఫోన్లు చేయిస్తున్నారు. అభ్యర్థులు రోజులో ఒకటి కాదు రెండు కాదు దాదాపు పది నుంచి 12 ఫోన్ కాల్స్ వస్తుండటంతో ఫోన్ మోగిందంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. హలో.. నేను మీ పట్టభద్రుల ఉప ఎన్నిక అభ్యర్థిని.. అంటూ ఎన్నికల ప్రచారంతో ఫోన్స్ లో పట్టభద్రులను ఊదరగొడుతున్నారు.సాధారణ ప్రచారంలో భాగంగా అభ్యర్థులు పట్టభద్రులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. బయట హంగామా ప్రచారాలు 2

## జాబ్ క్యాలెండర్ పెద్ద మోసం




హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : జాబ్ క్యాలెండర్ పేరిట కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు అని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక మోసాలు జరుగుతున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏడాదిలో ఇస్తామన్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్-1 కింద 503 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే.. దాన్ని రద్దు చేసి కొత్తగా 60 పోస్టులు కలిపి మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చారు. దాన్ని కొత్త నోటిఫికేషన్ అంటున్నారు. 50 వేల పోస్టులతో మెగా డీఎస్సీ 4

## పోటాపోటీగా దశాబ్ది వేడుకలు




హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : కొత్తగా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ తొలిసారి తమ ఆధ్వర్యంలో జరిపే రాష్ట్ర ఆవిర్భవ వేడుకలను ఎంతో వైభవంగా జరపాలని అనుకుంటోంది. గత పదేళ్లుగా యావత్ తెలంగాణ 4

## జూన్ లో పదవుల జాతర



3

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : సార్వత్రిక సమరం ముగియడంతో ఇప్పుడు అంతా స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులపై ఫోకస్ పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిమందికి నామినేటేడ్ పదవులు వరించినా, ఇంకా భర్తీ చేయాల్సినవి చాలానే ఉన్నాయి. పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు పదవుల కోసం తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి 5 నెలలు దాటినా, పార్టీలోని చాలా మంది నేతలకు నామినేటెడ్ పదవులు ఇంకా

## అడ్డగోలుగా మట్టి తవ్వకాలు



- అనుమతుల పేరిట అక్రమ తవ్వకాలు
- గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రే మట్టి తరలింపు

3

## కాంగ్రెస్ మైండ్ గేమ్... గులాబీ చిక్కేనా

### - తెలంగాణ క్రెడిట్‌ను కేసీఆర్‌కు దూరం చేసే వ్యూహం

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : రాజకీయ వ్యూహాల్లో ప్రత్యర్థుల్ని మానసికంగా బలహీనం చేయడం కూడా కీలకం. కొత్త తరహా రాజకీయాల్లో ఇది మరీ ఎక్కువగా ఉంది. ప్రత్యర్థుల్ని ఆవేశపడేలా చేసి తప్పులు చేసే ప్రోత్సహించడం అనే రాజకీయ వ్యూహం చాలా కాలంగా పార్టీల నేతలు అమలు చేస్తున్నారు. ఎలాంటి కఠిన పరిస్థితులు ఎదురైనా స్థిమితంగా ఉన్న రాజకీయ నాయకుడే కాస్త ఆలస్యమైనా అధికారాన్ని అందుకుంటారు. ఆవేశ పడటమో లేకపోతే తన 3




## ప్రైవేట్ విద్యకే ప్రోత్సాహం

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : విజ్ఞానాన్ని పంచి అనేక మంది మేధావులను, ఉన్నత విద్యావంతులను సమాజానికి అందిస్తూ అనేక ఆసక్తికరమైన అంశాలను తెరపైకి తీసుకువచ్చే పరిశోధన కేంద్రాలుగా విలసిల్లవల్సిన ప్రభుత్వ యూనివర్శిటీలు నేడు కనీస సౌకర్యాలు లేక నిర్లక్ష్యానికి గురవుతూ అసౌకర్యాలకు 2



# ఫోన్ కాల్స్‌తో విసిగిపోతున్న పట్టభద్రులు

మొదటిపేజీ తరువాయి

లేకున్నా సెల్‌ఫోన్లతో అభ్యర్థులు హోరెత్తిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా కొందరు రికార్డింగ్ కాల్స్ చేస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువమంది ఓటర్లను కలిసేందుకు అభ్యర్థులు ఈ తరహా ఫోన్ కాల్స్ చేస్తున్నారు. ఒక్కో అభ్యర్థి మూడు, నాలుగు రకాలుగా ప్రచార కాల్స్ చేస్తున్నారు. తమ పనుల్లో నిమగ్నమైన సమయాల్లో ఈ ఫోన్ కాల్స్ ఓటర్లను విసిగిస్తున్నాయి. కొన్ని కాల్స్ నిమిషం నిడివి ఉన్నవి కాగా, మారికొన్ని 30-40 సెకండ్ల నిడివి గల రికార్డెడ్ కాల్స్ చేస్తున్నారు.ఇక కొందరు అభ్యర్థులైతే నేరుగా కాన్ఫరెన్స్ కాల్స్ ఓటు వేయాలంటే అభ్యర్థిస్తున్నారు. కొందరు అభ్యర్థులు తమను తాము పరిచయం చేసుకుంటూ ఇతర పార్టీలను విమర్శిస్తూ 3-4 నిమిషాల రికార్డెడ్ కాల్స్ కూడా వస్తున్నాయి. అభ్యర్థులు నేరుగా తమ గొంతుతో రికార్డు చేసి ఫోన్లు చేస్తున్నారు. మరికొందరు రాష్ట్రస్థాయిలో, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మాజీ మంత్రులు, సెలబ్రెటీలతోనూ తమకు ఓటు వేయాలని చెప్పించుకునే వీడియోలు వాట్సప్‌లో చక్కర్లు కొడుతున్నాయి.మొత్తం మీద ఈ ఫోన్ కాల్స్‌తో విసిగిపోతున్న పట్టభద్రులు.. పోలింగ్ జరిగే 27వ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు.

# మొక్కుబడిగా అక్రమ నిర్మాణాలకు కూల్చివేత





## - కూల్చివేత చర్యల్లో అనుమానాలు

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లు ' ప్రభుత్వ ఖజానాకు లక్షల రూపాయలు గండి కొడుతూ నిర్మించిన భారీ షెడ్లను, అక్రమ సెల్లార్ నిర్మాణాలను వదిలేసి, చిన్నాచితక నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ప్రతాపం చూపారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు శనివారం తూతూ మంత్రంగా కూల్చివేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 5,6,9,23 ఇతర వార్డులలో పెద్ద ఎత్తున అనుమతి లేని భారీ షెడ్లను వదిలేసి చిన్న చిన్న షట్టర్లను కూల్చి వేయడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. గత కొద్ది రోజులుగా అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్నా.. ఎలక్షన్ కోడ్ అంటూ దాటవేస్తూ వచ్చిన మున్సిపాలిటీ అధికారులు శనివారం అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడంతో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణదారుల నుండి పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయి కాబట్టే భారీ షెడ్ల జోలికి వెళ్లలేదని, ఎలాంటి ముడుపులు అందలేదు కాబట్టే చిన్న చిన్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్నారని నష్టపోయిన నిర్మానుదారులే విమర్శించడం గమనార్హం.

# తీన్మార్ మల్లన్నకు పెరిక కుల సంఘం మద్దతు

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా పెరిక (పులి గిరి క్షత్రియ) కుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేట్ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి కోట మల్లికార్జున రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెరిక కులాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పెరిక వర్గాలను పట్టించుకోలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో పేపర్ లీకులు, విద్యార్థుల ఆత్మహత్యలు తప్ప మరేవి లేవని, నిరుద్యోగ భృతి ఇస్తామని కేసీఆర్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ హయాంలో విద్యార్థుల, నిరుద్యోగులను కాపాడుకున్నారని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు నిరుద్యోగులను, విద్యార్థులను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. మేధావులు, పెరుక కుల విద్యావంతులు ప్రజల గొంతుకగా పోరాడుతున్న తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం ఉపాధ్యక్షులు దాచేపల్లి రవి, నర్సయ్య, అనుదీప్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# జనావాసాల మధ్య నిర్వహిస్తున్న సీసల గోదామును తరలించాలి

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : ఎలాంటి అనుమతులు లేకుండా ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఇండ్ల మధ్య అక్రమంగా నిర్వహిస్తున్న సీసల గోదామును తరలించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 24 వ వార్డు వెంకటేశ్వర కాలనీలో ఇండ్ల మధ్యల నిర్వహిస్తున్న సీసల గోదాము వల్ల కాలనీవాసులు, పాదాచారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సీసల గోదాములో సీసాలను రీసైక్లింగ్ చేయడం వలన దుర్వాసన వెదజల్లుతుందని, సీసల లోడుతో వెళుతున్న వాహనాల నుండి సీసలు జారిపడి పగిలి పాదచారులకు గుచ్చుకొని ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ మేరకు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి సీసల గోదామును అక్కడి నుంచి తొలగించాలని పలువురు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.



# రేవ్ పార్టీ కేసులో నటి హేమకు నోటీసులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : బెంగళూరు రేవ్ పార్టీ కేసులో ఈ నెల 27న విచారణకు రావాలని టాలీవుడ్ నటి హేమకు కర్ణాటక పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఆమె రక్తం నమూనాలో డ్రగ్స్ తీసుకున్నట్లు తేలడంతో విచారించాలని పోలీసులు నిర్ణయించారు. తాను రేవ్ పార్టీలో లేనని బుకాయిస్తూ తొలుత హేమ ఓ వీడియోను విడుదల చేయగా.. బెంగళూరు పోలీసులు ఆమె ఫొటోను రిలీజ్ చేసి, క్లారిటీ ఇచ్చారు.





# ప్రైవేట్ విద్యకే ప్రోత్సాహం




మొదటిపేజీ తరువాయి


నిలయంగా మారాయి. స్వరాష్ట్రం వస్తే ప్రభుత్వ యూనివర్సిటీల్లో మెరుగైన వసతులతో కూడిన విద్య అందుతుందనే నమ్మకంతో తెలంగాణ ప్రాంతంలోని ఉస్మానియా, కాకతీయ సహా అన్ని యూనివర్సిటీల విద్యార్థులు తెగించి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారు. అయితే, ఎన్నో ఆశలు పెట్టుకున్న నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం యూనివర్సిటీలను కనీసం పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందనే విమర్శలున్నాయి. ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతి ఇచ్చి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందనే ఆరోపణలు వినిపించాయి. బీఆర్ఎస్ తీరుతో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు మెరుగైన విద్యకు దూరం అయ్యారు. కొత్తగా ఏర్పడ్డ రేవంత్ సర్కార్ అయినా పట్టించుకుని న్యాయం చేస్తుందన్న ఆశల్లో విద్యార్థులు ఉన్నారు. త్వరలో ఖాళీ అవుతున్న వీసీల నియామకానికి సంబంధించిన కసరత్తును విద్యాశాఖ వేగవంతం చేయడంతో ప్రభుత్వ యూనివర్సిటీలపై ప్రభుత్వం దృష్టి పెడుతుందని నమ్ముతున్నారు.2014లో కొత్తగా రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ సర్కార్ అప్పటి వీసీల కాలపరిమితి తీరిన తర్వాత రెండేళ్లు ఐఏఎస్ ఆఫీసర్లను వీసీలుగా నియమించింది. అయితే, అప్పుడు విశ్వవిద్యాలయాల పరిపాలన నత్తనడకన సాగింది. 2016లో తొలిసారిగా తెలంగాణలో వీసీల నియామకాలు జరిగాయి. 2019లో మళ్ళీ ఇన్‌చార్జిల పాలన తర్వాత పూర్తిస్థాయిలో 2021లో నియామకాలను చేపట్టింది. ఈ కాలం అంతా యూనివర్సిటీలను ఎన్నడూ పేదలకు విద్యను అందించే కేంద్రాలుగా కేసీఆర్ ప్రభుత్వం చూడలేదన్న అపవాదు ఉంది. కేవలం అప్పటి అధికార పార్టీ రాజకీయ నాయకుల పునరావాస కేంద్రాలుగా వీటిని మార్చారనే విమర్శలున్నాయి. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రీసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారి పట్టాయి. రాజకీయ జోక్యం కారణంగా కుల, మత ప్రభావంతో విశ్వవిద్యాలయాలు తమ ప్రభ కోల్పోయాయి. అభివృద్ధి, నాణ్యత లేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగ్స్‌లో పడిపోయాయి. అందుకే, వైస్ ఛాన్సలర్స్ నియామకాలు పారదర్శకంగా జరిగినప్పుడే వర్సిటీల అభివృద్ధి సాధ్యమవుతుంది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు యూనివర్సిటీల నిధులు క్రమంగా తగ్గాయి. అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు శూన్యం. కొత్తగా మహిళా, ఫారెస్ట్ యూనివర్సిటీలను గత ప్రభుత్వం తీసుకుని వచ్చినా, కనీసం సౌకర్యాలు, ఫ్యాకల్టీ నియామకాలను చేపట్టలేదు. నిధులు లేక బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు చేసిన ఆందోళనలు చూశాం. విద్యార్థులకు మెస్, ల్యాబ్స్, లైబ్రరీ సౌకర్యాలు లేవు. రేకుల షెడ్లు, పాత భవనాల్లో హాస్టళ్లు నడుస్తున్నాయి. నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ యూనివర్సిటీల ప్రాధాన్యత తగ్గించే కుట్రలు జరిగాయన్న ఆరోపణలు వినిపించాయి. సరైన భోజన సదుపాయాలు, వైద్య, వసతి సదుపాయాలు కూడా లేవు. ప్రస్తుతం ఒక్కో సెర్చ్ కమిటీలో యూజీసీ నామినీతో పాటు వర్సిటీ నామినీ, సర్కారు నామినీ ఉంటారు. ఈ కమిటీ సమావేశాలను నిర్వహించేందుకు విద్యాశాఖ రెడీగా ఉంది. కానీ, ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో కమిషన్ అనుమతి కోసం విద్యాశాఖ లేఖ రాసింది. ఎలక్షన్ కోడ్ జూన్ మొదటి వారం వరకూ ఉంటుంది. దీంతో సెర్చ్ కమిటీల భేటీ తర్వాత ఆ పేర్లను ప్రకటించాలన్నా మళ్లీ ఈసీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో ముందుగానే సెర్చ్ కమిటీల భేటీతో పాటు, కొత్త వీసీల నియమాకానికి అనుమతి కోరింది. త్వరలోనే అనుమతి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈసీ అనుమతి రాగానే అన్ని వర్సిటీల సెర్చ్ కమిటీల సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.రాజకీయ జోక్యంతో వచ్చిన వీసీలు రెగ్యులర్ కోర్సులను రద్దు చేస్తూ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను ప్రోత్సహిస్తున్నారు. వేలాది రూపాయలు పేద విద్యార్థుల నుంచి దండుకుంటున్నారు. తెలంగాణ రాకముందు ఉస్మానియా యూనివర్సిటీలో 3 నుంచి 5 వేల రూపాయలు ఉన్న కోర్సు ఫీజును రూ.35 వేలు చేశారు. రెండు వేలు ఉన్న పీహెచ్‌డీ ఫీజు 20 వేల రూపాయలకు పెంచారు. దీంతో అణగారిన వర్గాలు చదువుకు దూరం అయ్యాయి. గత ప్రభుత్వం కనీసం ఒక్కసారి కూడా యూనివర్సిటీ విద్య, సౌకర్యాలపై సమీక్ష చేయలేదు. ఈ ప్రభుత్వమైనా సమీక్షించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు విద్యార్థులు. పేద వర్గాల విద్యార్థులను పరిశోధనలు చేయడానికి ప్రోత్సహించాలి. నేషనల్ ఫెలోషిప్స్ రాని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు 25 వేల రూపాయలు ఫెలోషిప్ ఇవ్వాలి. పీజీ విద్యార్థులకు నెలకు 5 వేలు ఫెలోషిప్ ఇవ్వాలి. స్కిల్స్ పెంచడానికి చర్యలు తీసుకోవాలి. యూనివర్శిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు ఇవ్వాలి. నూతన హాస్టల్స్ నిర్మాణం, మోడ్రన్ లైబ్రరీ, సైన్స్ ల్యాబ్స్, రిసెర్చ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి, ప్రజాస్వామ్య రక్షణకు విద్యార్థి సంఘాలు ఎన్నికలు నిర్వహించాలి. ప్రతి సంవత్సరం అన్ని యూనివర్శిటీలకు రిసెర్చ్ గ్రాంట్స్ ఇవ్వాలి. వీసీల నియామకాలు ఒక్కటే కాకుండా ప్రభుత్వ యూనివర్శిటీలను, వాటి అనుబంధ క్యాంపస్‌లను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# జూన్ లో పదవుల జాతర

మొదటిపేజీ తరువాయి దక్కలేదు. సంక్రాంతిలోపే ఈ పదవులను భర్తీ చేస్తామని గతంలో రేవంత్ ప్రకటించారు. అయితే, కొన్ని పరిస్థితుల వల్ల పెద్ద సంఖ్యలో భర్తీ ఆలస్యమవుతూ వచ్చింది. లోక్ సభ ఎన్నికల ఫలితాల ఆధారంగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని రేవంత్ వ్యూహం. ఈ విషయంపై ఇప్పటికే అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారంతెలంగాణలో వరుసగా ఎన్నికల సందడి నెలకొంది. ఇప్పటికే లోక్ సభ ఎన్నికలు పూర్తి కాగా 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. జూన్ నెలాఖరుకు పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే ఆ దిశగా కసరత్తు మొదలయింది. అదే జూన్ నెలాఖరులోగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలనే యోచనలో ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో సీఎంతో సహా 12 మంది మంత్రులున్నారు. మరో ఆరుగురికి ఈసారి అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానం అనుమతి తీసుకున్నట్లు సమాచారం. అయితే, మంత్రులుగా ఎవరిని తీసుకోవాలనే దానిపై రేవంత్‌కు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నికల కోడ్, ఆ తర్వాత ఊపిరి సలపనంతగా లోక్ సభ ఎన్నికల ప్రచారం, స్టార్ క్యాంపెయినర్‌గా పొరుగు రాష్ట్రాలకు వెళ్లి కాంగ్రెస్ తరపున ప్రచారం, ఇలా ఇన్నాళ్లూ బిజీబిజీగా ఉన్న రేవంత్, మంత్రివర్గ విస్తరణను వాయిదా వేస్తూ వచ్చారు.జూన్ 4న లోక్ సభ ఎన్నికల ఫలితాలు ఉండనున్నాయి. ఈ ఎన్నికలలో ఏఏ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఎలా పనిచేశారు. పార్టీ విజయానికి ఎలా తోడ్పడ్డారు అనే అంశాలను పరిశీలించి బాగా కష్టపడ్డ వారికే మంత్రి పదవులు ఉంటాయని భావిస్తున్నారు. మరోవైపు, సీనియర్లు తమ అనుకూలమైన వారికి పదవుల కోసం అధిష్టానం దగ్గర ప్రయత్నాలు ఇప్పటికే మొదలు పెట్టారని సమాచారం. కొత్తగా మంత్రి వర్గంలో అవకాశం కోసం ఎదురుచూస్తున్నవారిలో నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల వారికి ముందుగా ఛాన్స్ ఉంటుందంటున్నారు. అలాగే, రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్లు కూడా వినిపిస్తున్నాయి.ప్రస్తుత కేబినెట్‌లో ఖమ్మం నుంచి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. నల్గొండ నుంచి ఉత్తమ్ కుమార్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వరంగల్ నుంచి కొండా సురేఖ, సీతక్క, కరీంనగర్ నుంచి పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఉన్నారు. ఇక హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేలు ఎవరూ లేరు. బీఆర్ఎస్ నుంచి ఎవరైనా కాంగ్రెస్‌లోకి వలస వస్తే వారికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. రైతు రుణమాఫీ పూర్తి చేసి.. కొత్త కేబినెట్, నామినేటెడ్ పదవుల ద్వారా పూర్తి సానుకూల వాతావరణం ఏర్పడుతుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే రైతు రుణమాఫీ పైన బ్యాంకర్లతో ప్రభుత్వం చర్చలు చేస్తోంది. దీంతో, జూన్ ద్వితీయార్థంలో రాష్ట్రంలో మరోసారి రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకొనే అవకాశం కనిపిస్తోంది.

# కాంగ్రెస్ మైండ్ గేమ్... గులాబీ చిక్కేనా




స్థాయి ఎంతో అని ఊహించుకుని బిగబట్టుకుని ఉండటమో చేస్తే రాజకీయంగా విఫలమవుతూ ఉంటారు. అధికారం పోతే ప్రతిపక్ష నేతలకు కనీస గౌరవం దక్కదు.. దానికి తగ్గట్లుగానే రాజకీయం చేయాలి. తాము ఒకప్పుడు శాసించామంటే.. కుదరదు. ఇలాంటి రాజకీయ పరిస్థితులతో మైండ్ గేమ్ ఆడేందుకు.. మానసికంగా ఒకరినొకరు ఇబ్బంది పెట్టేందుకు నేతలు వాడుకుంటున్నరు. ఏపీలో ఇప్పటి వరకూ అలాంటి రాజకీయం జరిగింది. ఇప్పుడు తెలంగాణలోనూ అదే రాజకీయం జరుగుతోందని..కానీ రేవంత్ రెడ్డి చాలా వ్యూహాత్మకంగా ప్రతిపక్ష నేత కేసీఆర్ ను మానసికంగా బలహీనం చేస్తున్నారని అంటున్నారు. తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ను ఆహ్వానించాలని రేవంత్‌రెడ్డి నిర్ణయించారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత కూడా కావడంతో ప్రోటోకాల్ ప్రకారం ఆయనకు ప్రాధాన్యత ఉంటుందని చెబుతున్నారు. జూన్ 2న జరిగే ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ హాజరవుతున్నారు. ఇదే వేదికపై కేసీఆర్‌కు సన్మానం కూడా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ కోసం ఉద్యమించిన వారిలో చాలా మందికి సన్మానం చేస్తామని ఇప్పటి వరకూ కేసీఆర్ లిచి ఉంటారు. ప్రభుత్వం తరపున చాలా మందిని సన్మానించి ఉంటారు. కానీ ఇలాంటి ఆహ్వానం కేసీఆర్ కే వస్తే ఎలా ఉంటుంది. అది గౌరవం కన్నాఎక్కువగా అవమానం అని ఫీలయ్యే అవకాశాల ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఇలాంటి ఆహ్వాన్ని కేసీఆర్‌కు పంపబోతోంది. అయితే ప్రభుత్వ వెర్షన్ మాత్రం వేరేగా ఉంది. ప్రధాన ఉద్యమకారుడిగా, తెలంగాణ తెచ్చిన గొప్ప నాయకుడిగా, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాబట్టి సోనియాతోపాటు కేసీఆర్ ను కూడా ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి అయితే తెలంగాణ సాధనలో ఓ వ్యక్తిగా కేసీఆర్ ను గుర్తించి సన్మానం చేయడం అంటే ఆయన ప్రాధాన్యాన్ని తగ్గించడమేనని బీఆర్ఎస్ భావించే అవకాశం ఉంది. ఎందుకంటే తెలంగాణ బాపుగా కేసీఆర్ కు కీర్తిని బీఆర్ఎస్ ఇప్పటికే ఇచ్చింది. ఆ విధంగానే పిలుస్తున్నారు కూడా. తెలంగాణను సోనియా ఇచ్చిందని కాంగ్రెస్ నేతలు చెబుతారు. కానీ తెలంగాణను సోనియా ఇవ్వలేదని కేసీఆర్ గుంజుకొచ్చారని బీఆర్ఎస్ నేతలు అంటారు. అసలు తెలంగాణ జాతిపితను ఇలా తక్కువ చేసేందుకే సన్మానం పేరుతో ఆహ్వానిస్తున్నారని బీఆర్ఎస్ అనుకునే పరిస్థితులు ఉన్నాయి. కేసీఆర్ కు అధికారిక ఆహ్వానం అందిన తర్వాత బీఆర్ఎస్ స్పందించే అవకాశం ఉంది. తెలంగాణ తల్లిగా సోనియాను కాంగ్రెస్ పార్టీ ప్రొజెక్ట్ చేస్తోంది. సోనియా ఇవ్వకపోతే అసలు తెలంగాణ వచ్చేది కాదని మొదటి నుంచి చెబుతున్నారు. ఈ విషయంలో ఎవరి వాదన ఎలా ఉన్నా.. తెలంగాణ సాధన విషయంలో కేసీఆర్ ప్రాధాన్యాన్ని తక్కువ చేసి.. సోనియాను హైలెట్ చేసేందుకే.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను ధూంధాంగా నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ వర్గాలు గట్టిగా భావించే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ వ్యూహం చూస్తే .. తెలంగాణ క్రెడిట్ ను కేసీఆర్ కు దూరం చేసే వ్యూహమని సులువుగానే అర్థమవుతుంది. అదే సమయంలో.. కేసీఆర్ ను మానసికంగా ఇబ్బందిపెట్టే వ్యూహమని భావిస్తున్నారు. తెలంగాణ అంటే కేసీఆర్ అనే పరిస్థితి ఉండేదని ఇప్పుడు అలాంటిది గుర్తుకు రాకుండా సోనియాను హైలెట్ చేస్తున్నారని.. సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కూడా అందుకేనని అనుకుంటున్నారు. తెలంగాణ సాధన కోసం చావు నోట్లో తలపెట్టాననని చెప్పే కేసీఆర్ కు ఈ పరిణామాలు ఇబ్బంది పెట్టేవే. అదే సమయంలో రేవంత్ రెడ్డి అంటే కేసీఆర్ ఏ మాత్రం సదభిప్రాయం లేదు. ఆయనను లిల్లీ పుట్ లీడర్ గా చాలా సార్లు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత అభినందనలు కూడా తెలియచేయలేదు. కనీసం రేవంత్ రెడ్డి అనే పేరును కూడా ఆయన నోటి నుంచి వచ్చిన సందర్భాలు తక్కువే. అలాంటి నేత నుంచి సన్మానం పొందాలనే ఆలోచనే కేసీఆర్ ను ఆవేదనకు గురి చేస్తుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ కూడా ఇలాంటి ఎఫెక్ట్‌నే కోరుకుంటోంది. కేసీఆర్ ను మానసికంగా ఎంత బలహీనం చేస్తే.. ఆయన రాజకీయంగా అంత బలహీన పడతారని.. అనుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ఈ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరి స్తున్నారు. కేసీఆర్ తాను రేవంత్ కంటే ఎంతో ఉన్నతుడినని అనుకుంటున్నారని..దానికి తగ్గట్లు గానే ఎప్పుడు అవకాశం వచ్చినా కేసీఆర్ కు తన హోదాను గుర్తు చేసే ప్రయత్నం రేవంత్ చేస్తున్నారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నా యి. కాలి తుంటి విరిగి ఆస్పత్రిలో ఉన్నప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి ఆయన్ని పరామర్శించారు. ఇది ఓ రకమైన రివెంజ్ అన్న ప్రచారాన్ని కాంగ్రెస్ నేతలు చేశారు. ఇప్పటి వరకు కేసీఆర్-రేవంత్ ముఖాముఖి ఎదురుపడిన సందర్భాలు లేవు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో రాజకీయా లకు అతీతంగా హాజరుకావడం పరస్పర గౌరవానికి సంబంధించిన అంశమనీ, దానిలో భాగంగానే ప్రధాని మోడీ నిర్వహించిన అధికా రిక సభకు స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి హాజర య్యారని కేసీఆర్ కూడా రావాలని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తూ కేసీఆర్ పై ఒత్తిడి పెంచే ప్రయత్నాలు చేస్తున్నాయి. తెలంగాణ సాధన లో కేసీఆర్ పాత్ర పరిమితమేనని చెప్పేందుకు .. ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సోనియా ముందుకు తెస్తున్నారన్నది బహిరంగరహస్యం.

- అనుమతుల పేరిట అక్రమ తవ్వకాలు
- గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రే మట్టి తరలింపు
- నిబంధనలకు విరుద్ధంగా తవ్వినా పట్టించుకునే నాధుడు కరువు
- అనుమతులిచ్చి కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు
- ఇరిగేషన్ సరే.. మైనింగ్ శాఖ అనుమతులు ఉన్నాయా ?
- ఓవర్ లోడ్ తో మట్టిని తరలిస్తున్నా పట్టించుకోని ఆర్టీఏ అధికారులు
- రైతుల అవసరాలకు ఇవ్వకుండా ఇటుక బట్టీలకు మట్టి అమ్మకాలు
- మత్స్య కారు సంఘంతో కుమ్మక్కై పెద్ద ఎత్తున మైనింగ్ మాఫియా
- ఇలానే కొనసాగితే భవిష్యత్తులో పెద్ద చెరువు మనుగాడకు ముప్పు

# అడ్డగోలుగా మట్టి తవ్వకాలు

రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు : టన్నులు టన్నుల కొద్దీ భారీ వాహనాల్లో కుంట్లూరు పెద్ద చెరువు మట్టిని తరలిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. చెరువులో పూడికలు తీయిస్తున్నామనే సాకుతో సంఘం పెద్దలు పెద్ద ఎత్తు మట్టిని అమ్ముకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. కుంట్లూరు మత్స్యకారు సంఘంతో కుమ్మక్కై పెద్ద ఎత్తున మైనింగ్ మాఫియా నడుస్తున్నా కాంట్రాక్టర్ ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి అటు మైనింగ్ శాఖ అధికారులు గాని, ఇటు ఇరిగేషన్ శాఖ అధికారులు గాని తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అనుమతులు ఉన్నాయని ఇస్తానుసారంగా మట్టిని తవ్వి ఇటుక బట్టీలకు, ఇంటి నిర్మాణ దారులకు అమ్ముకుంటూ.. కోట్లలో డబ్బులు దండుకుంటున్నారు. తమను ఎవ్వడు అడిగేవాడు అన్న ధీమాతో ఫీట్ల కొద్ది మట్టి తవ్వకాలు జరిపి పెద్ద చెరువు మనుగడను దెబ్బతీస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున మైనింగ్ మాఫియా నడుస్తున్నా.. అనుమతులు ఇచ్చిన ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం కళ్ళకు కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఇరిగేషన్ శాఖ అనుమతులు ఉన్నా మైనింగ్ శాఖ అనుమతులు ఉండనవసరం లేదా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక రైతుల అవసరార్థం పంట పొలాలకు ఇవ్వాల్సిన మట్టిని ఇవ్వకుండా, వేలల్లో అమ్ముకుంటున్నారని, గత ప్రభుత్వంలో మిషన్ కాకతీయ పేరుతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెరువుల పూడికతీత పనులను దుర్వినియోగం చేస్తున్నారాని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కండ్ల ముందే భారీ వాహనాల్లో ఓవర్ లోడ్ తో అక్రమంగా మట్టిని తరలిస్తున్నా రవాణా శాఖ ఆర్టీఏ అధికారులకు మాత్రం కనబడడం లేదు. ఇప్పటికైనా కుంట్లూరు పెద్ద చెరువులో మట్టి తోవ్వకాలను ఇరిగేషన్, మైనింగ్ శాఖ అధికారులు పర్యవేక్షించాలని, ఓవర్ లోడ్ తో మట్టి తరలిస్తున్న వాహనాలపై ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



కుంట్లూరు పెద్ద చెరువులో నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న మట్టితోవ్వకాలు



అధిక బరువుతో అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలు

# ఇష్టారాజ్యంగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పాలన

- అవినీతి కంపులో మున్సిపల్ అధికారులు
- కోట్లలో ప్రభుత్వ ఖజానాకు గండి
- అక్రమార్కులకు అండగా మున్సిపల్ అధికారులు
- అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలం
- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాల అనుమతులు
- విచ్చల విడిగా ఇంటి నంబర్ల జారీ
- అధ్వాన్నంగా శానిటేషన్ వ్యవస్థ
- కమిషన్లు కొడితేనే కాంట్రాక్టర్ల బిల్లుల మంజూరు
- కాసులు దండుకోవడంలో ఫస్ట్, టాక్స్ వసూళ్ళలో లాస్ట్
- మరుగున పడిన ఆర్టీపీ
- అడ్మినిస్ట్రేషన్ విఫలమే ఈ దుస్థితికి ప్రధాన కారణంగా విమర్శలు





రంగా రెడ్డి – ప్రభాత సూర్యుడు : నగరానికి శివారు ప్రాంతమైన పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కార్యాలయం అధికారుల, క్రింది స్థాయి సిబ్బంది పాలిట వరంలా మారింది. అక్షయ పాత్రలా కాసుల వర్షం కురిపిస్తోంది. " కంచే చేను మేసిన చందంగా " ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చవలసిన అధికారులే ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని తమ జేబుల్లోకి మరల్చుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయ వనరుల్లో నిర్మాణ అనుమతుల ద్వారా వచ్చే కోట్ల ఆదాయాన్ని స్థానిక నేతలతో కలిసి కొల్లగుడుతున్నారు. ధనార్జనే ప్రధాన అజెండాగా అక్రమార్కులకు కొమ్ముకాస్తూ మున్సిపాలిటీ వ్యవస్థనే అద్వాన్నంగా మార్చేస్తున్నారు. గత 10 నెలల కాలంలోనే విచ్చలవిడిగా వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు వెలిసినా.. ఎలాంటి చర్యలు తీసుకోలేదంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమైపోతుంది.

**– అస్తవ్యస్తంగా శానిటేషన్..**

కార్యాలయంలోని పారిశుధ్య, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, అకౌంట్ విభాగాలన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయి. పురపాలికకు పట్టుకొమ్మలాంటి పారిశుధ్య వ్యవస్థ అద్వాన్నంగా తయారైంది. మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తాయి. మురుగు నీరు రోడ్లపై నదుల్లా ప్రవహిస్తాయి. హోటళ్ల వ్యర్థాలని రోడ్లపైనే కంటపడుతాయి. చెత్త వాహనాల్లో తరలించే చెత్తను పారిశుధ్య కార్మికులు ఎక్కడ వేయాలో తెలియక రహదారులకు ఇరువైపులా వేస్తే.. స్వయానా కౌన్సిలర్లే చెత్త మొత్తాన్ని ఎత్తుకొచ్చి మున్సిపల్ కార్యాలయం ముందు పడేసి నిరసన వ్యక్తం చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. హోటళ్లపై పర్యవేక్షణ ఉండదు.

**– టౌన్ ప్లానింగ్ సెక్షన్ ప్రత్యేకతే వేరు..**

మున్సిపాలిటీ ఖజానాకు ప్రధాన ఆదాయ వనరైన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు, క్రింది స్థాయి సిబ్బందికి అక్షయ పాత్రల తయారయ్యింది. గత కొద్ది రోజులుగా ఈ విభాగంలో పూర్తి స్థాయి అధికారి లేక అక్రమార్కుల పాలిట వరంగా మారింది. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయవలసినే టౌన్ ప్లాన్నింగ్ అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తారు. వారానికి ఒక్కటి, రెండు రోజుల పని దినాలతో పర్యవేక్షణ కరువైంది. అక్రమ నిర్మాణాలపై పిర్యాదులు అందినా కాసుల మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తారు. మరీ ఒత్తిడి పెరిగితే నోటీసులు ఇచ్చామని, డిటిఎఫ్ అధికారులు చూసుకుంటారని చేతులు దులుపుకుంటారు. పిర్యాదులు అందిన వెంటనే అక్రమ నిర్మాణ దారులకు నిమిషాల్లోనే సమాచారం చేరుతుందంటే వ్యవస్థ ఏ లెవల్లో వ్యవహరిస్తుంది తెలిసిపోతుంది. కొన్ని సందర్భాల్లో నిర్మాణ అనుమతులు రాకున్నా చట్టంలోని లోపాలను ఆసరాగా అనుమతులు ఇస్తారంటే ఎంతటి ప్రావిణ్యం కలిగినవారో గమనించాలి. మూడు నోటీసులు ఇవ్వాలంటూ కాలయాపన చేసి, ఆలోపు కోర్టులకెళ్లి స్టే ఆర్డార్లు తెచ్చుకునేలా అక్రమార్కులకు ఉచిత సలహాలు కూడా ఇస్తారని బాహాటంగానే విమర్శలు వినిపిస్తున్నాయి.



**– విచ్చలవిడిగా ఇంటి నంబర్లు..**

మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పలువురి కౌన్సిలర్ల ఒత్తిడితో రెవెన్యూ అధికారులు విచ్చల విడిగా ఇంటి నంబర్లు జారీ చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వివాదాస్పద, కోర్టు పరిధిలోని భూముల్లోని నిర్మాణాలకు ఇంటి నంబర్లు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొద్దీ రోజుల క్రితం పెద్ద అంబర్ పేట్ ఎస్సి కాలనీలోని గ్రామకంఠం భూమిలో అక్రమంగా ఇంటి నంబర్లు ఇచ్చారని స్థానిక ఎస్సీలు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. అక్రమ ఇంటి నంబర్ల విషయంలో గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఒక రెవెన్యూ అధికారి సస్పెండ్ అయిన విషయాన్ని స్థానికులు గుర్తుచేశారు.

**– కమిషన్లు కొడితేనే బిల్లులు..**

కాంట్రాక్టర్ల బిల్లులు రావాలనే తలమునకలు కావాల్సిందే. పనుల టెండర్లు దక్కిన కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ అధికారులకు, సిబ్బందికి కమీషన్లు ముట్టజెప్పాల్సిందే. లేదంటే చేసిన పనుల్లో లోపాలను వెతుకుతారు. కాంట్రాక్టర్ల బిల్లులు మంజూరు కావాలంటే ముడుపులు కట్టబెట్టాలి తప్పదు. నానా తిప్పలు పడి బిల్లులు మంజూరు చేయించుకుంటే చివరకు చెక్కు రాయాలంటే అకౌంట్స్ అధికారికి కూడా కమీషన్ కొడితేనే చెక్కు చేతికి వస్తుంది. లేదంటే అంతే సంగతులు. ఇదే విషయంలో కాంట్రాక్టర్లకు, అకౌంట్స్ అధికారికి పలుమార్లు వాదనలు జరిగి కమిషనర్ వరకు వెళ్లిందంటే అర్థం చేసుకోవచ్చు. ఒకానొక సందర్భంలో కాంట్రాక్టర్లు ధర్నా చేసే స్థాయి వరకు వచ్చారంటే పరిస్థితి వేరేచెప్పనక్కర్లేదు.

**– అడ్మినిస్ట్రేషన్ విఫలం**

మున్సిపాలిటీకి కమిషనరే ఉన్నతాధికారి. ఆయనే సంజాయిషీ దారునిగా వ్యవహరించాల్సి వుంటుంది. మున్సిపాలిటీలో అన్ని విభాగ అధికారులతో సమన్వయలోపం, అజమాయిషీ, అడ్మినిస్ట్రేషన్ లేకపోవడం ఇంతటి దుస్థికి ప్రధాన కారణంగా విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరికే అనుకూలంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ మరో చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే..అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో విఫలం అయ్యానని కొన్ని సందర్భాల్లో స్వయానా ఆ ఉన్నతాధికారే చెప్పుకరావడం విడ్డురం.

# జాబ్ క్యాలెండర్ పెద్ద మోసం

మొదటిపేజీ తరువాయి వేస్తమన్నాడు. తాము 5,089 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే దాన్ని కూడా రద్దు చేశారు. అయితే 50 వేల ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తదని అనుకుంటే.. 5,089 పోస్టులకు అదనంగా మరో 5913 కలిపి 11 వేల ఉద్యోగాలతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చిందేమీ లేదు. ఇవ్వకపోగా 2 లక్షల ఉద్యోగాల మాట తుంగలో తొక్కారు. జాబ్ క్యాలెండర్ అతిగతి లేదు. 4 వేల నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క పచ్చి అబద్ధం చెప్పారు అని కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నిర్వహించే రాత పరీక్షలకు రూపాయి కూడా ఫీజు తీసుకోనని రేవంత్ అన్నాడు. టెట్ ఫీజును 400 నుంచి 2 వేలు చేశాడు. ఇది వాస్తవం. ఇంకో దారుణం ఏంటంటే.. మేం కష్టపడి పరిశ్రమలు తెస్తే..వాటిని రేవంత్ పాతరేస్తున్నాడు. ఫార్మా సిటీ పేరిట 12 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ పెట్టి, ప్రత్యక్షంగా, పరోక్షంగా 5 లక్షల ఉద్యోగాల సృష్టికి రంగంమంతా సిద్ధం చేస్తే దానిని కూడా రేవంత్ రద్దు చేశారు. ఫార్మా సిటీని పక్కనపెట్టి.. రియల్ ఎస్టేట్ చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.



## పోటాపోటీగా దశాబ్ది వేడుకలు

మొదటిపేజీ తరువాయి సెంటిమెంట్ ను కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగాయి. ప్రత్యేక రాష్ట్రం కోసం చావు నోట్లో తల పెట్టి మరీ సాధించుకున్నానని గత పదేళ్లుగా సెంటిమెంట్ ను పోగేసుకున్న కేసీఆర్ కు ఈ ఆవిర్భవ వేడుకల ద్వారా ఎలాగైనా ఝలక్ ఇవ్వాలని చూస్తోంది కాంగ్రెస్. అందుకే ఈ సారి గట్టిగానే సోనియా, రాహుల్ గాంధీ ల వలనే తెలంగాణ తెచ్చుకున్నా మని చెప్పే ప్రయత్నాలు ముమ్మరం చేద్దామని భావిస్తోంది కాంగ్రెస్ సర్కార్. అఫిషియల్ గా కాంగ్రెస్ జరుపుతున్న ఉత్సవాలకు ధీటుగా కేసీఆర్ గొప్పదనాన్ని ప్రజలలోకి మరింగా తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పక్కాగా ప్లాన్ చేస్తోంది. ఒకవేళ పబ్లిక్ గా ఎన్నికల కమిషన్ ఒప్పుకోకు ంటే తెలంగాణ భవన్ లో ధూం ధాంగా నైనా నిర్వహిం చుకోవాలను కుంటోంది బీఆర్ఎస్. అయితే తాము జరుపుకునే ఆవిర్భవ వేడుకల ద్వారా తెలంగాణ ప్రజానీకానికి స్పష్టమైన సంకేతం ఇవ్వాలని, అలాగే కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే లా జరుపుకోవాలని, పార్టీకి పునర్వైభవం తెచ్చేలా జరగాలని బీఆర్ఎస్ అగ్రనేతలు కసరత్తు చేస్తున్నా రని సమాచారం. కేసీఆర్‌ను తెలంగాణ జాతిపితగా అభివర్ణిం చే ఆ పార్టీ నేతలు.. అదే లెగసీని ఇలాగే కొనసాగించడానికి ప్రభుత్వం నిర్వహించే ప్రోగ్రామ్‌ను తలదన్నే రీతిలో నిర్వహించాలనే స్థాయిలో బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంటోందని సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఈ విషయంపై క్లారిటీ రానుంది.తెలంగాణ ఆవిర్భవ వేడుకల నిర్వహణ పై ఇంకా బీఆర్ఎస్ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR(V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215